# అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి

### బీఆర్‌ఎస్ పార్టీ బూత్ కమిటీలతో కార్పొరేటర్ల సమావేశం

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 16 : బీఆర్‌ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి పేదలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని.. రానున్న ఎన్నికల్లో మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు బాధ్యతగా పనిచేయాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ బీఆర్‌ఎస్ పార్టీ ఆఫీస్‌లో ధర్మారెడ్డి కాలనీ ఫేజ్–1, కాలనీ 3వ ఫేజ్‌కు చెందిన బూత్ కమిటీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో కేపీహెచ్‌బీ కాలనీలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు నాయకత్వంలో కేపీహెచ్‌బీ కాలనీలో వేలాది కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసేలా కృషి చేయాలని కోరారు. స్థానికంగా ప్రతిపక్ష నేతల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావును మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, కార్యదర్శి రాజేశ్‌రాయ్, జనగాం సురేశ్‌రెడ్డి, కట్టా నరసింగరావు, సాయిశ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ నేతలున్నారు.


కేపీహెచ్‌బీ కాలనీలో బీఆర్‌ఎస్ బూత్ కమిటీ నేతలతో సమావేశంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల వద్దకు చేర్చాలి


ఆంజనేయనగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ బూత్‌స్థాయి నేతలతో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 16 : సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు అన్నారు. సోమవారం బాలాజీనగర్ డివిజన్ ఆంజనేయనగర్‌లో బూత్‌స్థాయి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కృష్ణారావు నాయకత్వంలో తొమ్మిదేండ్ల కాలంలోనే కూకట్‌పల్లి నియోజకవర్గం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధిని సాధించిందన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కృష్ణారావు అని..పేదలందరికీ అండగా నిలిచేది సీఎం కేసీఆర్ నాయకత్వమన్నారు. కాలనీలు, బస్తీలలో ప్రజలందరినీ కలుస్తూ ఎన్నికల్లో కృష్ణారావుకు ఓటేసేలా పనిచేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి కృష్ణారావుకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, పాతూరి గోపి, మున్నా, స్థానిక నేతలున్నారు.

## మాధవరం కృష్ణారావు గెలుపు ఖాయం


బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బాలానగర్, అక్టోబర్ 16 : కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు కోసం బూత్ స్థాయి కమిటీలు కీలకంగా వ్యవహరించాలని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం డివిజన్ పరిధిలోని శోభనకాలనీ, అక్షయ్ ఎన్‌క్లేవ్, మాధవినగర్ ప్రాంతాలలో వేర్వేరుగా బూత్ కమిటీ సమావేవాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్‌లో జరిగే ఎన్నికలలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు ఖాయం అన్నారు. గెలుపును ఎవరు ఆపలేరు కానీ మెజార్టీ పైనే దృష్టి సారించామని తెలిపారు. మెజార్టీ అధికశాతం సాధించడం కోసం నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీల సభ్యులు సైనికులుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫతేనగర్ డివిజన్‌లో 46 బూత్‌లున్నాయని తెలిపారు. ప్రతి బూత్‌లోను బీఆర్‌ఎస్ పార్టీకి అత్యధిక శాతం ఓట్లు వచ్చేలా ఓటర్లను బోలింగ్ బూత్ వరకు తీసుకు వచ్చే బాధ్యతలను తీసుకోవాలని సూచించారు. బూత్ కమిటీ సభ్యులు, ఏరియా బస్తీ కమిటీ సభ్యులు సంయుక్తంగా బూత్ పరిధిలోని ఓటర్లను కలిసి ప్రభుత్వ పథకాలు వివరించి బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కుతాడి రాములు, బిక్షపతి, నసీర్, శశి, సత్యం, బస్వరాజ్, ఎల్లయ్యగౌడ్, బాలయ్యగౌడ్, బాగయ్య, శేఖర్, సలావుద్దీన్, జమీర్, రవి, కార్తీక్‌తో పాటు బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలి


బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్, అక్టోబర్ 16 : కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అంకితభావంతో పని చేయాలని ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని మల్లికార్జునకాలనీలోని తన నివాసం వద్ద డివిజన్ స్థాయి బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా బూత్ కమిటీ సభ్యులు పని చేయాలని సూచించారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో 56 బూత్‌లున్నాయని తెలిపారు. వెయ్యి ఓటర్లకు ఒక బూత్ చొప్పున అధికారులు నిర్ణయించడం జరిగిందన్నారు. ఒక బూత్ కమిటీలో 10 మంది సభ్యులు కీలకంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. బూత్ కమిటీ సభ్యులు, ఏరియా బస్తీ కమిటీ సభ్యులు ఏకమై బూత్ పరిధిలోని ఓటర్లను కలిసి ప్రభుత్వ పథకాలు వివరించి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, మందడి సుధాకర్‌రెడ్డి, సయ్యద్ ఎజాజ్, మక్కల నర్సింగ్, ఇర్ఫాన్, హరినాథ్‌లతో పాటు బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోలాహలంగా బతుకమ్మ వేడుకలు


ప్రగతినగర్‌లోని సాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కూకట్‌పల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ వేడుకలు కోలాహలంగా సాగుతున్నాయి. గ్రామంలోని హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో రంగురంగు పూలతో తయారు చేసిన బతుకమ్మలను ఒక్కచోటికి తీసుకొచ్చి.. శ్రీరామ రామ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో సందడి చేశారు. ఆడపడచులు కోలాటంతో సందడి చేశారు. అనంతరం రంగధాముని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

**– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 16**


బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్‌లోని శ్రీసాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ఉపాధ్యాయులున్నారు.

### నివాళి..


శ్రీరాములు యాదవ్ దంపతులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు

మూసాపేట, అక్టోబర్16: మూసాపేట డివిజన్ పరిధి గూడ్స్‌షెడ్ రోడ్డులో కిరాణం షాపు నిర్వహిస్తున్న శ్రీరాములుయాదవ్, స్వప్న దంపతులు ఈ నెల 15న ఉదయం షాట్ సర్క్యూట్‌తో వచ్చిన మంటలకు వారికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ దంపతులు ఇద్దరు మృతి చెందారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. తక్షణ సహాయం కింద రూ.50వేలు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. ఇద్దరు ఆడపిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారారని వారి చదువు బాధ్యతలు తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గతంలో తాను అందించిన మూడు చక్రాల వాహనం ద్వారా వ్యాపారాన్ని నడుపుకుంటూ శ్రీరాములు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని ప్రమాదవశాత్తు దంపతులు ఇద్దరు మృతి చెందడం మనస్సు కలచివేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నపారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### దేవీ శరన్నవరాత్రోత్సవాలు


ఫతేనగర్‌లో గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు


కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో కనకదుర్గా దేవాలయంలో గాయత్రీదేవిగా అలంకరణ అమ్మవారు


మోతీనగర్ ప్రాంతంలోని శ్రీశారద శృంగేరి శంఖరమంఠంలో మహేశ్వరి అలంకరణలో నంది వాహనంపై అమ్మవారు


ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలోగాయత్రి దేవిగా అమ్మవారు

**IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS : AT HYDERABAD**
**O.S.No. 1681 of 2019**

**Between:**
M/s Bank of Baroda, Secretariat Road, Saifabad Branch, Rep. by its Chief Manager, Hyderabad. *...Plaintiff*

AND

Mr. T. Venkata Raghavendra Rao *...Defendants*

To
1. Mr. T.Venkata Raghavendra Rao, S/o. Late Malleswar Rao, R/o. Flat No. 401, Plot No. 228, Sri Balaji Elite, HIG 229, Phase VI, KPHB Colony, Kukatpally, Hyderabad-500 072. *...Defendant No. 1*
2. Mrs. V.Haritha, W/o. T. Venkata Raghavendra Rao, R/o. Flat No. 401, Plot No. 228, Sri Balaji Elite, HIG 229, Phase VI, KPHB Colony, Kukatpally, Hyderabad-500 072. And Office address at: CVM Solution Private Limited, #410, 4th Floor, Mangeera Commercial complex, Kukatpally, Hyderabad-500 072. *...Defendant No.2*

Please take notice that the Plaintiff/Bank filed above suit against you for recovery of money together with interest thereon along with costs. The suit is posted to 31-10-2023 for your appearance. You are required to appear before the Hon'ble Court on 31-10-2023 at 10-30 AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

(BY ORDER OF THE COURT)
**N.V. SUBBA RAJU,** Advocate
6-4-471, Krishna Nagar Colony,
Opp: Gandhi Hospital, Bholakpur,
Secunderabad-500 080,
**Ph: 64515178, 9246580178.**